# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## వైభవంగా రథోత్సవం



నగరి, ఆగస్టు 10 ప్రభాతవార్త: మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో నిర్వహిస్తున్న ద్రౌపదమ్మ తిరుణాళ్ళలో భాగంగా శనివారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామిని పట్టు వస్త్రాలతోను, పుష్పాలతోను, ఆభరణాలతోను అలంకరించి రథంపై వీధుల్లో ఊరేగించారు. స్వామి వారికి భక్తులు దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం స్వాములను వాహన మండపం వద్దకు చేర్చారు. రథోత్సవాన్ని ఆద్యంతం ఉత్సవ నిర్వాహకులు నటరాజన్ పర్యవేక్షించారు.

## కపిలతీర్థం జలకళ




వరుసగా రెండురోజులు కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతిలోని కపిలతీర్థం జలాశయం ప్రవహిస్తోంది. సప్తగిరుల్లో ఔషధగుణాలతో వస్తున్న నీటిలో స్నానమాచరించేందుకు భక్తులు ఆసక్తిచూపుతున్నారు. కొండల్లోంచి దుముకుతున్న జలప్రవాహం యాత్రికులను ఆకట్టుకుంది.

- ప్రభాతవార్త-తిరుపతి

### ఇస్రో ఛైర్మన్ హోదాలో షార్‌లో తొలిసారి

## జాతీయ జెండాను ఎగరేయనున్న సోమనాథ్

### ఒకేసారి స్వాతంత్ర్య సంబరాలు, రాకెట్ ప్రయోగం



షార్ నుంచి ప్రయోగించనున్న ఇఓఎస్08 ఉపగ్రహం

శ్రీహరికోట (తడ), ఆగస్టు 10 ప్రభాతవార్త

శ్రీహరికోటలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఎస్ఎస్ఎల్వి డి3 రాకెట్ ప్రయోగం ఒకే సమయంలో జరగనున్నాయి. ఉదయం 9.17 గంటలకు శ్రీహరికోట నుంచి మూడవ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను ప్రయోగిస్తున్నారు. భూపరిశీలనతో పాటు భూమికి దగ్గరగా అంతరిక్షంలో తిరిగే అవకాశం ఉన్న ఇఓఎస్08 ఉపగ్రహం రక్షణ రంగానికి కూడా ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ కీలకమైన ఉపగ్రహంలో అత్యంత ఆధునిక సాంకేతిక ఉపకరణాలను ప్రయోగిస్తున్నారు. ఇదిలావుంటే ఈ ప్రయోగ వీక్షణ కోసం ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తులను ఇస్రో ఆహ్వానించింది. జెండా పండగ రోజున సాధారణంగా షార్ డైరెక్టర్ స్థానిక స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో జాతీయ పతాకం ఎగురవేసి విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడతారు. అయితే ఈ సారి రాకెట్ ప్రయోగం ఉన్న కారణంగా అదే సమయాన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ షార్‌లో ఉండి ఏర్పాట్లు పర్యవేక్షించే అవకాశం ఉంది. ఈ కారణంగా జాతీయ పతాకాన్ని సోమనాథ్ ఎగురవేసి ప్రసంగించే అవకాశం ఉంది. అనంతరం ఆయన ప్రయోగాన్ని సహచర శాస్త్రవేత్తలతో కలిసి వీక్షిస్తారు. అయితే ఈ కార్యక్రమం ఇంకా అధికారికంగా ఖరారు కాలేదు. మరోవైపు జెండా పండుగకు రెండురోజులు ముందు ఈ నెల 13న ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ శ్రీహరికోటలో జరిగే అంతరిక్ష దినోత్సవం కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఈ ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు షార్‌లోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగే స్పేస్ డే ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు. చిన్నారులకు బహుమతులు అందజేస్తారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ పర్యటన ఖరారైనట్లు సమాచారం.

## తాంబూలాలిస్తారు...తన్నుకు చావాల్సిందేనా!?

### -నామినేటెడ్ పదవులపై టిడిపి కూటమిలో అంతర్మథనం



ప్రభాతవార్త-తిరుపతి: టిడిపి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన రెండునెలలకు నామినేటెడ్ పదవుల పందేరంపై కూర్పుచేయడంతో అటు టిడిపి ఇటు జనసేన, బిజెపి నేతల్లో అంతర్మథనం గుబులు రేపుతోంది. ఇప్పటికే నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న ఆశావహులు భారీగా తమతమ అధినేతల వద్దకెళ్ళి స్వయంగా కలవడం, వారివారి స్థాయిలో పనితీరును తెలియజేయడం జరిగింది. ఇప్పుడు భర్తీకోసం సమయం ఆసన్నం కావడంతో అందరినీ సంతృప్తి పరచలేక ,తమకు ఇష్టమొచ్చిన వారికి ,కూటమి అధికారంలో ఉన్న జనసేనకు తిరుపతిలో అధికశాతం పదవులు ఇస్తే "తాంబూలాలిచ్చేస్తున్నాం...తన్నుకుచావండి"అనే రీతిలో అధినేతల వ్యవహారం ఉంటుందా? అనే అనుమానాలు నేతల్లో, కార్యకర్తల్లో బలంగా వ్యక్తమవుతోంది. టిడిపి ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న చోట 60శాతంమందికి, జనసేన 30శాతంమందికి, బిజెపి 10శాతం మందికి పదవులు అంటూ ఇప్పటికే అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తేల్చిచెప్పేశారు. తాజాగా పదవుల పందేరంకు సమయం సమీపించడంతో కసరత్తు పూర్తయ్యింది. మరీ తిరుపతిలో దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసినవారికి, కష్టకాలంలో పార్టీని వెన్నంటే ఉన్న వారికి ఎంతవరకు న్యాయం చేస్తారనేది ఇప్పుడు ఆశతో చూస్తున్నారు. తిరుపతిజిల్లాలో ఎంతో ప్రాధాన్యత ఉన్న తుడ ఛైర్మన్ కుర్చీ,టిటిడి బోర్డులో సభ్యులు, గంగమ్మఆలయ ఛైర్మన్, పాలకమండలి, రవాణాశాఖ ,కులసంఘాల పదవులు, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్, మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్, సభ్యులు, అంగన్‌వాడీ అభివృద్ధి కమిటీలు, ఆర్టీసి, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్లు వంటి కీలకమైన నామినేటెడ్ పదవులు భర్తీ కానున్నాయి. ఎవరికి దక్కుతాయనేది కొన్ని గంటల్లో తేలిపోనుంది.

## శివయ్య సన్నిధిలో తగ్గని రద్దీ



శ్రీకాళహస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో అడుగుపెడితేనే కాశీ క్షేత్రంలో అడుగుపెట్టిన పుణ్యఫలం. ఈక్షేత్రానికి తిరుమలకు వచ్చే భక్తులే కాకుండా తిరుపతి, తమిళనాడు, కేరళ, కర్నాటక, మహారాష్ట్రలతో పాటు విదేశాలైన జర్మనీ, జపాన్, మలేషియాలకు చెందిన భక్తులు విచ్చేసి సంప్రదాయ పద్దతిలో రాహుకేతు పూజలును చేయించుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. పంచభూతాల క్షేత్రాల్లో ఒకటై వెలసిన స్వయంభువు క్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని క్షేత్రం ఇక్కడ స్వామివారి ఇరువైపులా నిత్యం దీపాలు వెలుగుతుంటాయి. ఇవి స్వామివారి ఉచ్వాస నిశ్వాసాలుగా ప్రసిద్ధి చెందినవి. బయటి ఆలయం 11వ శతాబ్దాంలో రాజేంద్ర చోళ-1 తర్వాత చోళ రాజులు, విజయనగర రాజులచే నిర్మించబడింది. వాయురూపంలో శివుడు శ్రీకాళహస్తీశ్వరుడుగా పూజించబడుతాడు. పవిత్ర స్వర్ణముఖీనది తీరాన వెలసిన ఈక్షేత్రానికి రోజుకు 25 నుంచి 30వేల మంది భక్తులు విచ్చేసి స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటారు. అంతేకాకుండా ఈక్షేత్రంలో రాహుకేతు పూజలు ఎంతో ప్రసిద్ధిచెందినవి. దేశవిదేశాల నుంచి వచ్చిన వారు ఇక్కడ రాహుకేతు పూజలు నిర్వహించకుంటారు. సెలవురోజుల్లో అయితే ఆలయం భక్తులతోకిక్కిరిసి పోతోంది.

## నగర అభివృద్ధికి పెద్దపీట

### పారిశుద్ధ్యం మెరుగుకు అన్ని చర్యలు చేపడుతున్నాం
### పన్నుల వసూళ్లతోనే అభివృద్ధి సాధ్యం
### తిరుపతి నగర పాలక కమిషనర్ ఎన్. మౌర్య



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మౌర్య

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త

తిరుపతి నగర అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు, యాత్రికులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా పనిచేస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. తిరు పతి నగరానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, అందుకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ప్రధాన మురుగు కాలువల్లో సిల్ట్ తొలగించే పనులు ఈ నెల 13వ తేది నుండి ప్రారంభించి నెలాఖరు లోపు పూర్తి చేస్తామని అన్నారు. దీంతో నగరంలో ఎక్కడా మురుగునీరు నిలిచేందుకు ఆస్కారం ఉండదని అన్నారు. నగరంలో 128 జివిపి లను గుర్తించామని, రాత్రి, తెల్లవవారు జామున డ్యూటీలకు వెళ్లేవారు ఇక్కడ చెత్త వేసి వెళ్తున్నారని అన్నారు. కొంత మందిని రాత్రి డ్యూటీ వేసి ఈజివిపిలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇక నగరంలో 200కు పైగా ఖాళీ స్థలాలను గుర్తించామని ఇందులో చెత్త వేస్తున్నారని, శుభ్రం చేయాలని నోటీసులు ఇస్తున్నామని అన్నారు. వారు స్పందించని ఎడల మేమే శుభ్రం చేసి జరిమానా వేయడం జరుగుతుందని తెలిపారు.

నగరంలలో అన్ని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగర పాలక సంస్థలో టాక్సులు పెండింగ్ ఉన్నాయని వాటిని కలెక్ట్ చేయడం పై దృష్టి సారించాలని అన్నారు. టాక్సులు సక్రమంగా వస్తేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు ఎక్కువ ఉన్నాయని వాటన్నింటి కలెక్ట్ చేస్తామని అన్నారు. నగరంలో ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. మెయిర్ రోడ్డులో చేపల మార్కెట్ ఉండడం వలన ప్రజలు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికే పలువురు ఫిర్యాదు చేశారని అన్నారు. చేపల వ్యాపారులతో మాట్లాడి వెనుక పక్కన ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని అన్నారు. కచ్చపి ఆడిటోరియం అందరికీ అందుబాటులో ఉండేలా ధరలు తగ్గించామని అన్నారు. అలాగే ఆర్ట్ గ్యాలరీ వంటివి ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక హాల్ కూడా అందుబాటులో ఉంచామని అన్నారు. నగరంలో కేబుల్స్ అందరికీ ఇబ్బందికి కలిగిస్తున్నాయని, ఇప్పటికే ఆయా కేబుల్స్ వారితో చర్చించామని, త్వరలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. స్మార్ట్ స్ట్రీట్లు ఆక్రమణకు గురవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని పరిష్కారం చేస్తామని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి, అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ మౌర్య ప్రజలను కోరారు.

## ఇసుక ధర ఖరారు

- ట్రాక్టరు ఇసుక రేటు కనిష్టంగా రూ.1,975 నుండి రూ.2,775
- ట్రిప్పరు రేటు కనిష్టంగా రూ.3,150 నుండి రూ.4,350

చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త: చిత్తూరు, పరిసర ప్రాంతాల్లో ఇసుక స్టాక్ యార్డు నుండి అవసరమైన ప్రాంతానికి ఇసుకను తీసుకెళ్ళడానికి ప్రభుత్వం ధరను ఖరారు చేసింది. చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి, పాలూరు ఇసుక స్టాక్ యార్డుల నుండి ట్రాక్టర్, ట్రిప్పర్లలో ఇసుక తరలిస్తే ఏ మేరకు ధర నిర్ణయించి నిర్మాణదారుల నుండి వసూలు చేయాలో ప్రభుత్వం నిర్ణయించింది. చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి, పాలూరు ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఒక ట్రాక్టర్‌కు సరిపడ 5 టన్నుల ఇసుక నిర్మాణదారుడికి రూ.775కు లభ్యం అవుతుంది. ఈ ఇసుకను నిర్మాణదారుడు తనకు కావాల్సిన ప్రదేశానికి తీసుకెళ్ళాలంటే రవాణా ఛార్జీల కింద ట్రాక్టర్ యాజమానులకు కొంత మొత్తం చెల్లించాల్సివుంటుంది. ఇసుక స్టాక్ యార్డు నుండి 0-10 కిలో మీటర్ల దూరం వరకు ఒక ట్రాక్టర్ ఇసుక రవాణా చేయాలంటే ఇసుక ధర రూ.775తో పాటు రవాణా ఛార్జీల కింద రూ.1,200 వసూలు చేయాలి. అంటే 0-10 కిమీ దూరం వరకు ఇసుక స్టాక్ యార్డు నుండి ట్రాక్టర్ ద్వారా ఇసుక తీసుకెళ్ళాలంటే నిర్మాణదారుడు రూ.1,975 చెల్లించాల్సివుంటుంది. అలాగే 0-15 కిమీ దూరం ఇసుక రవాణా చేయాలంటే ఇసుక ధర రూ.775, రవాణా ఛార్జీ రూ.1,400తో కలిపి మొత్తం 2,175 చెల్లించాల్సివుంటుంది. అలాగే 15-20 కిమీ దూరం ఇసుక రవాణా చేయాలంటే ఇసుక ధర రూ.775తో పాటు రవాణా ఛార్జీల కింద రూ.1.600 కలిపి మొత్తం 2,375 చెల్లించాల్సివుంటుంది. అలాగే 20-25 కిమీ దూరం ఇసుక రవాణా చేయాలంటే ఇసుక ధర రూ.775తో పాటు రవాణా ఛార్జీల కింద రూ.1,800 కలిపి మొత్తం రూ.2,575 చెల్లించాల్సివుంటుంది. అలాగే 25.-30 కిమీ దూరం ఇసుక రవాణా చేయాలంటే ఇసుక ధర రూ.775తో పాటు రవాణా ఛార్జీల కింద రూ.2000 మొత్తం కలిసి రూ.2,775 చెల్లించాల్సివుంటుంది. అలాగే 10 టన్నుల ఇసుక ఇసుక స్టాక్ పాయింట్ వద్ద రూ.1,550కు లభించగా ట్రిప్పర్‌తో రవాణా చేయడానికి ఏ మేరకు నిర్మాణదారుల నుండి ఎంత మొత్తం వసూలు చేయాలో ప్రభుత్వం నిర్ణయించింది. 0-10 కిమీ దూరం వరకు 10 టన్నుల ఇసుక ట్రిప్పర్ ద్వారా రవాణా చేయడానికి ఇసుక ధర రూ.1,550తో పాటు ట్రిప్పర్‌తో రవాణా చేయడానికి 1,600 కలిపి రూ.3.150 వసూలు చెల్లించాల్సివుంటుంది. అలాగే 10-15 కిమీ దూరం మేరకు ట్రిప్పర్ ద్వారా ఇసుక రవాణాకు ఇసుక ధర 1,550తో పాటు ట్రిప్పర్‌తో రవాణా చేయడానికి రూ.1,900 కలిపి రూ.3,450 వసూలు చేస్తారు. అలాగే 15-20 కిమీ దూరంకు ట్రిప్పర్ ద్వారా ఇసుక తరలించాలంటే ఇసుక ధర రూ.1,550తో పాటు ట్రిప్పర్‌తో రవాణా చేయడానికి రూ.2,200 కలిపి రూ.3,750 చెల్లించాల్సివుంటుంది. అలాగే 20-25 కిమీ ట్రిప్పర్‌తో ఇసుక రవాణా చేయడానికి ఇసుక ధర రూ.1,550తో పాటు ట్రిప్పర్‌తో రవాణాకు రూ.2,500 కలిపి మొత్తం రూ.4,050 చెల్లించాల్సివుంటుంది. అలాగే 25-30 కిమీ ట్రిప్పర్‌తో ఇసుక రవాణా చేయడానికి స్టాక్ పాయింట్ వద్ద ఇసుక రూ.1,550, ట్రిప్పర్‌తో సరఫరా చేయడానికి రూ.2,800 కలిపి మొత్తం రూ.4,350 చెల్లించాల్సివుంటుంది.

## భార్య ఇంటికి రాలేదని ఆత్మహత్య



మృతిచెందిన శివకుమార్

తొట్టంబేడు, ఆగస్టు 10 ప్రభాతవార్త

భార్య ఇంటికి రాలేదని ఉరివేసుకుని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని ఎస్‌డికె నగర్ సమీపంలో చోటుచేసుకుంది. టుటౌన్ పోలీస్‌స్టేషన్ పోలీసుల కథనం మేరకు ఏరియా ఆస్పత్రి మార్గంలో ఉన్న పాలకేంద్రం సమీపంలో ఎదురుగా ఉన్న కాలనీలో ప్రవీణ్‌కుమార్(26), భార్య నివాసం ఉంటున్నారు. వీరికి నాలుగు నెలల క్రితం వివాహం అయ్యింది. మృతునికి చిన్నతనంలోనే అమ్మనాన్న మృతిచెందడంతో మేనమామ కయ్యూరి శివకుమార్ పెంచి పెద్దచేసి వివాహం చేశాడు. శుక్రవారం రాత్రి భర్త వివాహానికి వెళ్ళడానికి ఉండగా భార్య వద్దని చెప్పడంతో వివాదం చెలరేగింది. ఎట్టకేలకు ప్రవీణ్‌కుమార్ శుక్రవారం రాత్రి వివాహానికి వెళ్ళి తిరిగి ఇంటికి రాగా భార్యతో వివాదం చెలరేగింది. దీంతో భార్య ఎదురుగా ఉన్న ఇంట్లోకి వెళ్ళడంతో ఇంటికి రమ్మని చెప్పినా రాకపోవడంతో భార్యను భయానికి గురిచేయడానికి భర్త ప్రవీణ్‌కుమార్ ఉరివేసుకుని చనిపోవడానికి భయభ్రాంతులకు గురిచేస్తాడు. ఈనేపథ్యంలో నిజంగానే ఉరివేసుకుని మృతిచెందడంతో గమనించిన భార్య వెంటనే పోలీసులకు ఫోన్‌చేసి సమాచారం అందిస్తుంది. దీంతో ప్రాధమిక చికిత్సకోసం హుటాహుటిన శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి చేర్చగా అప్పటికే ప్రవీణ్‌కుమార్ మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అందించి కేసునమోదు చేశారు.

### షార్ డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ



### కాణిపాకంకు పోటెత్తిన భక్తజనం



4లో

### సిద్ధమైన అన్నా క్యాంటీన్లుకు

## కొత్తరూపురేఖలు

### 15 నుంచి ప్రారంభం




శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

నిరుపేదలకు రూ.5కే టిఫిన్, భోజనం పెట్టి వారి ఆకలితీర్చే అన్నా క్యాంటీన్లు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వం మారడంతో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను మూసివేసి వాటిని సచివాలయకు కేటాయించారు. పట్టణంలో రెండు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిన వైనం తెలిసిందే. ఒకటి ఏరియా ఆస్పత్రి మార్గంలోను, మరొకటి రామసేతువంతెన వద్ద ఏర్పాటు చేశారు. ఏరియా ఆస్పత్రి వద్ద రూ.48లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్‌ను గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అప్పటి ఎంఎల్ఏగా ఉన్న స్వర్గీయ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి 2108 ఆగస్టు 23న ప్రారంభించారు. ఉదయం, సాయంత్రం నిరుపేదలు, ఆటో డ్రైవర్లుతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎంతో ఉపయోగంగా ఉండేది. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పట్టణంలో ఉన్న రెండు అన్నా క్యాంటీన్లను సిద్దం చేస్తున్నారు. మరమ్మత్తులకు ఒక్కొక్క అన్నా క్యాంటీన్‌కు రూ.9.50లక్షలుతో మరమ్మత్తులు చేసి ఆగస్టు 15న ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే పనులు చక చకా.. పూర్తిచేశారు. ఎప్పటికప్పుడు పనులను మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. రాత్రివేళల్లో అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన తర్వాత ఇక్కడ రాత్రివేళల్లో వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## భీమినేనిని కలిసిన కార్వేటినగరం ఇన్స్పెక్టర్



**పాలసముద్రం, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప శనివారం రాష్ట్ర తెలుగు దేశం కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హనుమంతప్ప శనివారం భీమినేని చిట్టిబాబునాయుడును కలిసి శాంతిభద్రతలను పరిరక్షించడానికి సహకాం అందించాలని కోరారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ న్యాయం ఎటువైపు వుంటే అటువైపు నిలుస్తుందని సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షించి ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేయాలని ఆయన ఇన్స్పెక్టర్కు సూచించారు.

## బిఎస్ కన్నన్ పాఠశాల కమిటీ ఛైర్మన్గా నాగేంద్ర

**చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

చిత్తూరు బిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్గా సి.నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం స్థానిక విఆర్ఓ పర్జానా భాను ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో తల్లిదండ్రులు అందరు కలిసి ఛైర్మన్గా సి.నాగేంద్ర, వైస్ ఛైర్మన్గా బి.అమరావతి, కో–అప్షన్ సభ్యులుగా సీనియర్ విద్యార్థులు లక్ష్మీపతి, యూసఫ్లను ఎన్నుకున్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజం కోసం యువత పనిచేయాలి

**– కెడిసి వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్**

**కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల రహిత సమాజం కోసం యువత పనిచేయాలని కుప్పం డిగ్రీ కాలేజ్ వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో డ్రగ్స్ రహిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి దురవాట్లకు లోనుకాకుండా తమ లక్ష్యసాధనలో నిమగ్నులు కావాలన్నారు. ముఖ్యఅతిథి డా॥ కృషిత మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలు వివరించారు. ప్రిన్సిపాల్ సుధారాణి డ్రగ్స్ రహిత సమాజం కోసం పనిచేస్తామని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యమంలో రేడియోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్,వైస్ప్రిన్సిపాల్ షణ్ముగం, కోఆర్డినేటర్ బాలాజీ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నాంగూరు శ్రీవినాయక ఆలయ ఛైర్మన్గా లక్ష్మీనారాయణ

**కుప్పంరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలోని పొన్నాంగూరు గ్రామంలోని శ్రీ వినాయక ఆలయ ఛైర్మన్గా వైసి లక్ష్మీనారాయణ (బాబు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్కుమార్ల సూచనల మేరకు గ్రామస్తులు ఆలయ ఛైర్మన్గా లక్ష్మీనారాయణను ఎన్నుకున్నా రు. శనివారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ శ్రీ వినాయక ఆలయ అభివృద్ధికి తనవంతు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. అనంతరం నూతన ఛైర్మన్ను గ్రామస్తులు అభినందించారు.

## పార్కు నిర్మాణ స్థలంలో టెంపో స్టాండ్



**వి.కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**

వాణిజ్య కేంద్రమైన వి.కోట పట్టణంలో ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు నిర్మించతలబెట్టిన పార్కు స్థలంలో రాత్రికి రాత్రే టెంపో స్టాండు ఏర్పాటుచేశారు. దీంతో పట్టణంలో పార్కు నిర్మాణం జరుగుతుందా అనేది సందేహంగా మారింది. గతంలో పట్టణ నడిబొడ్డున ఉన్న నెహ్రూ ఉద్యానవనం కనుమరుగైంది. ఆ స్థానంలో దుకాణాలు ఏర్పడ్డాయి. దీంతో స్థానిక సర్పంచ్ చొరవ చూపి కుప్పం రోడ్డులో ఉన్న కీలపల్లి చెరువు వద్ద పార్కు నిర్మాణానికి స్థలం గుర్తించి అక్కడి ఆక్రమణలు, చెత్త చెదారాలు తొలగింపజేశారు. అయితే కొంతమంది రాత్రికి రాత్రే ఆ స్థలంలో టెంపో స్టాండు ఏర్పాటుచేసుకోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణ ప్రజల కోసం పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

## కాణిపాకం సన్నిధిలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

**కాణిపాకం,ఆగస్టు 10 ప్రభాతవార్త:**



కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వెంకటేష్ నాయక్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ విఘ్నేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం సన్నిధిలో నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్రెడ్డి

**కాణిపాకం, ఆగస్టు 10 ప్రభాతవార్త:**



నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్రెడ్డి శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ విద్యాసాగర్రెడ్డి,అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణి నాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూధన్రావు, ఐరాల మాజీ జడ్పీటీసీ ఎం.లత, మాజీ ఎంపీపీ శాంతమ్మ, నాయకులు హేమాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జడ్పీ ఎదుట ఎస్టియు మహాధర్నా

**చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాల్లో జమ కాని కోట్లాది రూపాయల లెక్క తేల్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 10 గంటలకు జడ్పీ కార్యాలయం ఎదుట ఎస్టీయు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్టీయు అధ్యక్షులు మదన్మోహన్రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడే మోహన్యాదవ్లు ఓ ప్రకటనలో తెలిపారు. జీతాల నుండి ప్రతి నెల మినహాయిస్తున్న పిఎఫ్ చందాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ ఖాతాలకు సక్రమంగా జమ కావడం లేదని వారు ఆరోపించారు. ఆన్లైన్లో పిఎఫ్ స్లిప్పులు అందుబాటులో లేని వల్ల ఎవరి ఖాతాల్లో ఎంత మొత్తాలు వున్నాయని తెలుసుకోలేక ఆందోళన నెలకొందన్నారు. రుణాలు పొందాలన్నా, పదవి విరమణ పొందేవారు తుది మొత్తాలు పొందాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జడ్పీ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించేమహాధర్నా జిల్లాలోని ఉపాధ్యాయులందరు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ విద్యారంగం బలోపేతంకు కృషి

**– యుటిఎఫ్ ఆవిర్భావ సభలో రాష్ట్ర కార్యదర్శి జివి రమణ**

**చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:**



ప్రభుత్వ విద్యారంగంను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ పిలుపునిచ్చారు. చిత్తూరు యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్నాయుడులు యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ చేచశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరం జిఓనెం.117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వర్క్ అడ్జస్ట్మెంట్ జిఓనెం.53 ప్రకారం జరుపాలని, సత్వరం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది నాయకులు, కార్యకర్తల కృషి త్యాగాల ఫలితంగా మన ఉద్యమం ప్రాంతాలు, యాజమాన్యాలు, కేడర్ల హద్దులుచెరిపేసి నిర్బంధాలు, కేసులు, అరెస్టులను అధికమించి పలు విజయాలను సాధించామన్నారు. అదే స్ఫూర్తితో విద్యారంగంను మరింత బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పి.సుధాకర్రెడ్డి, ఎస్.రెహెనా బేగం, కెకె రెడ్డప్పనాయుడు, ఎస్పి భాషా, దక్షిణామూర్తి, డి.ఏకాంబరం, గణేష్కుమార్, కె.శేఖర్, భాను ప్రకాష్, సునందన్ రెడ్డి, సాధన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం**

## ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే వర్గీకరణ : నరసింహులు



**చౌడేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మందకృష్ణ మాదిగ సారధ్యంలోని ఎమ్మార్పీఎస్ ఉద్యమంతోనే ఎస్సీ వర్గీకరణకు మార్గం ఏర్పడిందని ఆసంఘ నియోజకవర్గ ఇన్ఛార్జీ నరసింహులు అన్నారు. స్థానికంగా ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈనెల 13న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ సాధించుకొని ఢిల్లీ నుంచి వస్తున్న మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు మాదిగ సోదరులందరూ కదలి రావాలన్నారు. ఈ మేరకు కార్యాచరణను రూపొందించుకొన్నారు. ఎంఎస్పి అధ్యక్షుడు బాజిగం హరిబాబు, ఉపాధ్యక్షుడు పి.గోవిందు, ఎమ్మార్పీఎస్ అధ్యక్ష్య, ఉపాధ్యక్షులు ఆంజప్ప, ఎం.హరిబాబు, నాయకులు ఎస్.రెడ్డెప్ప, కాటిపేరి లక్ష్మన్న, బి.రెడ్డెప్ప, లోకేష్, శేఖర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## దొంగలించబడ్డ సొత్తు లభ్యం

**రాజనాలబండ(చౌడేపల్లి), ఆగస్టు 10 ప్రభాతవార్త**



దొంగలించబడ్డ సొత్తు లభ్యం కావడంతో స్వామి వారి మహిమగా పూజలు చేసిన సంఘటన రాజనాలబండపై చోటు చేసుకొంది. కర్ణాటకరాష్ట్రం ముళబాగలు తాలూకా కొత్తమంగళంకు చెందిన బాలసుబ్రమణ్యం ఇంట్లో 25రోజుల క్రితం 15గ్రాముల బంగారాన్ని దొంగలించారు. చుట్టు పక్కల విచారించినా ప్రయోజనం కనిపించకపోవడంతో బాధితులు రాజనాబండను ఆశ్రయించారు. దీంతో నిర్వాహకులు అనుమానితులను ప్రమాణం చేయించేందుకు పిలిపించారు. స్వామి మహిమలు తెలుసుకొన్న ఒకరు తన సొత్తును ఇంటిముందున్న ఆటోలో పడేసి వెళ్ళారనీ, శనివారం ఉదయం శుభ్రం చేస్తుండగా తమ కంట పడిందని బాలసుబ్రమణ్యం తెలిపాడు. దొంగలించబడ్డ రూ. 1.25లక్షల విలువ చేయు బంగారం లభ్యం కావడంతో స్వామివారికి మొక్కును తీర్చుకొన్నట్లు వివరించాడు. టిటిడి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రధానార్చకుడు కృష్ణమూర్తి, ఈశ్వర్లు ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో సొత్తును బాధితులకందించారు.

## ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలు

**చౌడేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మండలంలోని ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. స్థానిక కమలాంజనేయస్వామి ఆలయంలో ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో ఆకుపూజ జరిగింది. రాజనాబండ ప్రసన్నఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి, నడుమూరు అభయాంజనేయస్వామి, తదితర ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

## భక్తి శ్రద్దలతో యోగ నరసంహ స్వామికి తిరుమంజనం సేవ

**గంగాధర నెల్లూరు 10 ఆగష్టు ప్రభాత వార్త:**



మండల పరిధిలోని వేపంజేరిలో వెలసియున్న శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం లో శనివారం శ్రీ యోగ నరసింహ స్వామి చక్ర తల్వార్కు తిరుమంజనంసేవ నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం ప్రత్యేక అభిషేకాది అర్చనలు నిర్వహించి స్వామి అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలతో ఆలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు వేద మంత్రోచ్చారణతో తిరుమంజనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి కృపాకటాక్షాలను పొందారు .

## ఉచిత కంటి ఆపరేషన్లకు 26మంది ఎంపిక

**కుప్పంరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



కుప్పం లయన్స్క్లబ్, పిఇఎస్ ఆస్పత్రి అధ్వర్యంలో స్థానిక అర్బన్ సెంటర్లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వంద మంది ఈ శిబిరానికి హాజరు కాగా వైద్యులు కంటి పరక్షలు నిర్వహించి వారిలో ఉచిత ఆపరేషన్లకు 26మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో లయన్స్క్లబ్ సభ్యులు చరణ్, శివ, సెంధిల్, కెఇసి విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

**గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు**

## దాడి కేసులో వ్యక్తి మృతి

**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**



గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేట ప్రాంతంలో దాడి కేసులో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఒకటవ పట్టణ సిఐ పాపారావు కథనం మేరకు గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేటకు చెందిన అల్లా బక్షుకు మసీదు ప్రాంతానికి చెందిన సోనియాతో వివాహామైందన్నారు. కొంతకాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. బనిగిసాహెబ్ పేటలో సోనియా ఒంటరిగా నివాసం ఉంటోంది. సోనియా ఆమె సోదరులు జకీర్ షకీర్లు సోదరితో మాట్లాడేందుకు వెళ్లగా అదే సమయంలో అల్లా భక్షు అతని తల్లిదండ్రులు రోకలి బండతో సోనియా ఆమె సోదరులపై దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలైన జాకీర్ను గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాన్నారు. సోనియా మరో సోదరుడు షాకీర్లకు గాయాలు కావడంతో వారు గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతరం పట్టణ సిఐ పాపారావు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గూడూరు బనిగిసాహెబ్ పేటలో దారుణం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో బావ బామ్మర్దుల మధ్య ఏర్పడ్డ ఘర్షణలో బామ్మర్ది జకీర్ పై బావ అల్లాబక్షు రోకలి బండతో దాడి చేయడంతో జకీర్ బామ్మర్ది మృతి చెందాడు. ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డ జాకీర్ను చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించడంతో జకీర్ నెల్లూరులో చికిత్స పొంది మృతి చెందాడు. ఘర్షణలో గాయపడ్డ తన భార్యపై కూడా అల్లాబక్షు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వాకాడు సిఐ బాపట్ల రూరల్కు బదిలీ

**కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**

వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ బదిలీ అయ్యారు. ముందుగా గుంటూరు రేంజ్ కార్యాలయానికి వీఆర్కు పిలిపించారు. అక్కడి నుంచి ఆయనను బాపట్ల రూరల్ సిఐగా నియమించారు. వాకాడు నెల్లూరులో పనిచేస్తున్న సిఐ హుస్సేన్బాషాను నియమించారు. ఇక్కడ సిఐగా పనిచేసిన హరికృష్ణ సుమారు మూడేళ్ల పాటు వాకాడు సర్కిల్లో పనిచేశారు.

## శ్రీఅంకాళ పరమేశ్వరి ఉత్సవాలు

**కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



కోటలోని శ్యామసుందరపురంలో శ్రీ అంకాళ పరమేశ్వరి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండోరోజు శనివారం గణపతి పూజ, స్వస్తివాచనం, యాగశాల పూజలు, మూలమంత్ర జప అనుష్ఠానములు, గ్రామ బలిహరణ, ఆలయ బలిహరణ, పూర్ణా న కలశస్థాపన హోమాలు చేశారు. భక్తులు అంకమ్మ గుడికి వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తిరునాళ్లకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ అంకాళ పరమేశ్వరి నూతన విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం జరుగుతుందని ఆ మేరకు అంకమ్మ తల్లి భక్త బృందం వారు తెలిపారు.

## బస్సుషెల్టర్ నిర్మించాలని ప్రయాణికుల ఆందోళన

**కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త**

కోట, దుగరాజపట్నం డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా గత ఏడాది కోట క్రాస్రోడ్డులోని ఆర్టీసీ బస్సు షెల్టర్ను అధికారులు తొలగించారు. అయితే రోడ్డు పనులు పూర్తి చేశారే కానీ బస్సు షెల్టర్ను నిర్మించడం విస్మరించారు. దీంతో అటు చిట్టమూరు, వాకాడు, కోట తదితర మారుమూల ప్రాంతాల ప్రయాణికులు కోట క్రాస్రోడ్డుకు చేరుకుని అక్కడి నుంచి గూడూరు, నాయుడుపేట, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుంది. అంతేకాకుండా వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు గూడూరు, నాయుడుపేట, విద్యానగర్లోని కళాశాలలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై ఉన్న డివైడర్పైనే ఎండకు వానకు ఇబ్బందులు పడుతూ నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఎమ్మెల్యే వరప్రసాదరావు పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు చెప్పినా ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పాశం సునీల్కుమార్ అయినా జోక్యం చేసుకుని కోట క్రాస్రోడ్డులో బస్సు షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లారీబోల్తా-డ్రైవర్కి తీవ్రగాయాలు

**దొరవారిసత్రం, ఆగస్టు 10 ప్రభాతవార్త;**

దొరవారిసత్రం మండలం సూరపు అగ్రహారం సమీపంలో జాతీయరహదారిపై లారీబోల్తాపడి డ్రైవర్కు తీవ్రగాయాలపైన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది.సేకరించిన సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి.లారీ మినువుల లోడ్డుతో చైన్నై నుండి నెల్లూరుకు వెళ్ళుతుండగా మార్గమద్యలో దొరవారిసత్రం మండలం సూరపు అగ్రహారం వద్దకు వచ్చేసరికి డ్రైవర్ ఆదుమరచి నిద్రలోనికి జారుకోవడంతో ప్రమాధవశాత్తు లారీ అదుపుతప్పి బోల్తాపడింది.దీంతో లారీడ్రైవర్ సెల్వం తీవ్రంగా గాయపడ్డారు.వాహనదారులు గుర్తించి క్షతగాత్రుడను 108సహాయంతో చికిత్సనిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరళించారు.దొరవారిసత్రం పోలీసులు కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయించాలి

**ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

**వెంకటగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



రైతులకు సాగునీరు అందించే ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. నియోజకవర్గంలో ప్రధానమైన సమస్యల్లో భాగమైన సాగు నీరు, త్రాగునీరు పై రైతులు, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ను మంత్రులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నియోజకవర్గంలో ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులకు 26 శాతం లెస్కు టెండర్ వేసి పనులు చేయకుండా వెళ్లిన కాంట్రాక్టు పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు ఆల్తూరుపాడు, వెల్లంపల్లి గ్రామ రైతులు గత 40 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న 250 ఎకరాల పొలాలను రిజర్వాయర్ కోసం వదిలేసుకున్న ఇప్పటి వరకు ఆ రైతులకు నష్టపరిహారం అందించలేకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. రైతులకు నష్టపరిహారం అందించి ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తిచేసి వెంకటగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించే విధంగా రూపు కల్పన చేయాలని కోరారు. అదే విధంగా ప్యాకేజీ నెంబర్ 12 పనులు కూడా త్వరగా పూర్తి చేసి కలువాయి మండలంలోని కేసునేనిపల్లి, తోపుగుంట, చౌటపల్లి గ్రామ రైతులను కూడా ఆదుకోవాలని కోరారు. కూల్లూరు చెరువు నిర్మాణ పనులు కూడా 2015 – 16 టిడిపి ప్రభుత్వంలో మొదలుపెట్టిన ఇప్పటికి 85 శాతం పనులు మాత్రమే పూర్తియ నవి చెప్పున్నారు. దిన్ని కూడా త్వరగా పూర్తి చేస్తే విఆర్ఆర్ పేట, మదన్న గారిపల్లి గ్రామాల రైతులకు 1100 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అన్నారు. ఎస్కెఎఫ్ఎప్ కెనాల్ పనులు పై ప్రభుత్వనికి నివేదికలు ఇవ్వాలని తెలియచేశారు. ఇంకా పలు సమస్యలను మంత్రులు అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**




యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం 50 వసంతాల వేడుక సందర్భంగా శనివారం గూడూరు పట్టణంలోని విఆర్పి భవనం ఎదుట పతాక ఆవిష్కరణ చేసి చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు సుధీర్, హరిబాబు మాట్లాడుతూ ఒక వైపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ పాఠశాలల పరిరక్షణకు విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమాజంతో కలిసి కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల కోసం పదవ తరగతి టెస్ట్ పేపర్లు అనుభవజ్ఞులతో తయారు చేయించి అందుబాటు ధరలో అందిస్తోందని పేర్కొన్నారు. పలు సామాజిక ఉద్యమాలలో భాగస్వామిగా ఉన్న యుటిఎఫ్ సభ్యత్వం ఉపాధ్యాయులకు గర్వకారణమన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిలర్ వాసుదేవరావు యుటిఎఫ్ గురించి, యుటిఎఫ్ ప్రస్థానం గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు నాగేశ్వర రావు, గూడూరు రూరల్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.రవి, మురళి సింగ్, చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి మురళి మోహన్, గురునాథం, రిటైర్ట్ టీచర్లు రాజేంద్ర ప్రసాద్, చెంచునారాయణ, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిశంకరలో మెగా జాబ్ మేళా

**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**



గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలజీలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 33 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే కాకుండా వారు జీవితంలో స్థిర పడేందుకు అవసరమైన వసతులు సమకూర్చడంలో ఆదిశంకర కళాశాల యాజమాన్యం ముందు ఉంటుందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కళశాల చైర్ పర్సన్ అరవింద, వైస్ చైర్ పర్సన్ వంకి అనూషలు మాట్లాడుతూ గత 28 సంవత్సరాల్లో ఆదిశంకర విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించుటలో ముందు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా పలువురు ఉద్యోగాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో 1845 మంది విద్యార్థులు పాల్గొనగా 532 మంది నియామక పత్రాలు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కటారి అరవింద, కళశాల డైరెక్టర్ రాజా మురగ దాస్, కోఆర్డినేటర్లు విజయ నిర్మల, సురేష్, వేణు మాధవ్, డాక్టర్ మురళి, ఏవో రామ య్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ను కలిసిన పరసా రాజా

**నాయుడుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



తిరుపతి పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు పరసా రాజా రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరసా రాజా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనను ఆప్యాయంగా పలకరించి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రినారాలోకేష్కుతెలిపినట్లు పరసా రాజా వెల్లడించారు.

## రాష్ట్రమంత్రులను కలిసిన కట్టా సుధాకర్రెడ్డి దంపతులు

**నాయుడుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కోవూరు, వెంకటగిరి, కావలి ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కావ్య వెంకటకృష్ణారెడ్డితో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలను కట్టా సుధాకర్రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్రెడ్డి, నాయుడుపేట జడ్పీటీసీ సభ్యులు కట్టా జ్యోతిరెడ్డిలు పుష్పగుచ్చాలు అందజేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కట్టా దంపతులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తమ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు.

## ప్రిపుల్ వెల్ఫర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్చే బట్టలు పంపిణీ

**చిల్లకూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**



పిపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామంలో చల్లా గిరిజన కాలనీ, గిరిజన కాలనీలో బట్టలు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 60 మంది వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు కలిపి చీరలు అందించారు. నెలలు పిల్లలు నుంచి, 15 సంవత్సరాలు మగ, ఆడ పిల్లలకు జత చొప్పున బట్టలు అందజేసారు. అనంతరం విద్య, వైద్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వ్యవసాయాధికారి భవాని, టిడిపి నాయకులు అబాక రమణారెడ్డి, ఈ సందర్భంగా డా. పొతుగుంట మల్లికార్జున రావు మాట్లాడుతూ పిల్లలందరు ప్రతి రోజు బడికి పోయి చదువుకుని మంచి భవిష్యత్ను ఎర్పర్చుకోవాలన్నారు. బాగా చదువుకుని మీ కుటుంబాలతో పాటు దేశాభివద్ధికి ఉపయోగపడుతారన్నారు. ఒక తరం మీరు కష్టపడితే మీ యొక్క కుటుంబాల తరువాత అభివృద్ధి చెందగలదన్నారు. మీ ఇంటి చుట్టు పక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటేపల్లి తంబయ్య, చల్లా శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన భక్తజనం... దర్శనానికి నాలుగు గంటల సమయం



కాణిపాకం, ఆగస్టు 10 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సాధారణంగా ఆలయంలో వారాంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు రెండవ శనివారం,ఆదివారం ప్రభుత్వ సెలవు రోజులు కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భారీఎత్తున తరలివచ్చారు. అలాగే తిరుమల వెళ్ళే తీర్థజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తుల రద్దీ తీవ్రస్థాయిలో వుండడంతో విఐపీ దర్శన గేటు వద్ద బారులు తీరి గంటల తరబడి నిలబడ్డారు. అలాగే భక్తులు వచ్చిన వాహనాలను పార్కింగ్ చేసేందుకు స్థలం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో ఒలంపిక్స్ స్థాయికి ఎదగాలి:ఎమ్మెల్యే



వి.కోట, ఆగస్టు 10 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించి ఒలంపిక్స్ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి సూచించారు. శనివారం స్థానిక బాలుర హైస్కూల్ క్రీడా మైదానంలో ఏడవ అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా 16జిల్లాలనుంచి విచ్చేసిన క్రీడాకారులనుంచి గౌరవ వందనంస్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు క్రీడలకు పెద్దపీట వేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర మంత్రిగా తాను వి.కోటలో మినీ స్టేడియం నిర్మాణానికి పునాదులు వేయగా వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థాయికి చేరవచ్చన్నారు. షూటింగ్ బాల్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి తగు వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రాయలసీమ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ నరేష్‌బాబు, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛైర్మన్ మహేష్, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, కార్యదర్శి వేణుగోపాల్, నేతలు పిఎస్మునిరత్నం, రామచంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు, నాగభూషణం, సుబ్బన్న, ధీరజ్, శబరీష్, విశ్వనాథ్, ఇక్బాల్, పొట్టు భాస్కర్, విజయ్, రాష్ట్ర నేత గోపీనాథ్, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై ద్రౌపతీదేవి సమేత ధర్మరాజులస్వామి



నారాయణవనం, ఆగస్టు 10 ప్రభాతవార్త : మండల కేంద్ర ంలోని నారాయణవనంలో వెలసిన ద్రౌపతీదేవి సమేత ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మి దవరోజు శని వారం రాత్రి అమ్మవారు, ధర్మరాజు లస్వామి వారు గరుడవాహనాన్ని అధిరోహించి గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శన మిచ్చారు. అంతకుముందు అమ్మ వారిని, స్వామివారిని పుష్పాలతో సుమ నోహ రంగా అలంకరించి గరుడ వాహనంపై అధిరో హించి తర్వాత పురవీధుల్లో ఘనంగా ఊరేగిం చారు. భక్తులు అడుగడుగునా టెంకాహారుతులు సమర్పించుకున్నారు. రాత్రి గరుడసేవ ఉత్సవాన్ని నారాయణవనం వర్తక వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీ పూల మాలతో అమ్మవారిని, స్వామివారిని అలంకరించారు. అంతకుముందు ఉదయం ఆలయంలో అలుగు ఉత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం పుత్తూరు మండలం గంగమాంబపురంలో ఊరేగారు. భక్తులు టెంకాయహారతులను పట్టి మొక్కుతీర్చుకున్నారు.

**నేడు అగ్నిగుండం ప్రవేశం :**

నారాయణవనంలో వెలసిన ద్రౌపతిదేవి సమేత ధర్మరాజులస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6గంటలకు అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందన్నారు.

## షార్ డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త : సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి శనివారం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌ను మర్యాద పూర్వక ంగా కలిశారు.



ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఆమె షార్‌కు వెళ్లి డైరెక్టర్‌ను కలిశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ నెల 13వ తేదీన శ్రీహరికోటకు వస్తున్న నేపథ్యంలో ఆమె పార్టీ నాయకులతో కలిసి వెళ్లి డైరెక్టర్‌ను సన్మానించడంతో పాటు ఉప ముఖ్యమంత్రి పర్యటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సూళ్లూరుపేట ప్రాంత అభివృద్ధికి సహకారం అందించాలని షార్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ షార్ డైరెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, కొక్కు శంకరయ్య, బొమ్మన్ పళణి, సెల్వం, వేమసాని శ్రీనివాసులు నాయుడు, గొంజి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బివిపాలెంలో మొదలైన ఆరణి పెదపాలితమ్మ జాతర

తడ, ఆగస్టు 10 ప్రభాతవార్త : వర్షాకాలం రావడంతో ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని పలు గ్రామాల్లో జాతరల సందడి నెలకొంది. తాజాగా శనివారం తడ మండలం భీములవారిపాలెం కుప్పంలో ఆరణి పెదపాలితమ్మ జాతర ప్రారంభమయింది. తమిళనాడు సంప్రదాయంతో ఈ గ్రామ దేవతకు ఇక్కడ ఉత్సవాలు జరుపుతారు. గతంలో కొన్నేళ్ల పాటు నిలిచిపోయిన జాతర ఈ ఏడాది అట్టహాసంగా జరుపుతున్నారు. ఈ నెల 14 దాకా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తమిళనాడుకు చెందిన సినీ, టీవీ యాంకర్లు, గాయనీ గాయకులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. తడ మండలంలోని వివిధ కుప్పాలలో తమిళ కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచారం చేశారు. శనివారం మొదటిరోజు అమ్మణ్ణి ఆలయం వద్ద విశేష పూజలతో మొదలైన జాతర కార్యక్రమం ఆదివారం రాత్రి అమ్మణ్ణి గ్రామోత్సవంతో ఘనంగా జరుగుతుందని, ఆ తర్వాత మరో మూడురోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు.

## నిత్యాన్నదాన పథకానికి 1.11 లక్షలు విరాళం

కాణిపాకం, ఆగస్టు 10 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవు తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం 1.11 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు కర్నూలుకు చెందిన హరిషోత్తమరెడ్డి అనే భక్తుడు నిత్యాన్న దాన పథకంకు 1,11,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విఘ్నేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఎస్ఐల బదిలీలు

చిత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త: జిల్లాలో 16 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ మణికంఠ చందోలు ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర జిల్లాల్లోని పోలీస్ స్టేషన్ల నుండి కొంత మంది ఎస్ఐలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లకు బదిలీ కాగా జిల్లాలోని పోలీస్ స్టేషన్ల నుండి మరొక పోలీస్ స్టేషన్‌కు కొంతమంది ఎస్ఐలు బదిలీ అయ్యారు. జిల్లాలో బదిలీ అయిన ఎస్ఐల వివరాలు...


| పేరు | ప్రస్తుత స్టేషన్ | బదిలీ అయిన స్టేషన్ |
|---|---|---|
| 1. ఎస్.మల్లికార్జున | బంగారుపాళ్యం | యుపిఎస్ స్పెషల్ బ్రాంచ్,చిత్తూరు |
| 2. బి.పరశురాముడు | బ్రహ్మసముద్రం,అనంతపురం జిల్లా | బైరెడ్డిపల్లి |
| 3. బి.కృష్ణయ్య | బైరెడ్డిపల్లి | విఆర్, చిత్తూరు |
| 4. ఎ.చిరంజీవి | ఆర్‌సిపురం, తిరుపతి జిల్లా | తవణంపల్లి |
| 5. పి.ధరణీధర | ఎస్ఐ, ట్రాన్స్‌కో, తిరుపతి | కాణిపాకం |
| 6. టి.వెంకటసుబ్బయ్య | తిరుచానూరు యుపిఎస్, | వెదురుకుప్పం |
| 7. జి.రమేష్‌బాబు | ఐరాల | చిత్తూరు తాలుకా |
| 8. సి.ఉమామహేశ్వర్‌రెడ్డి | చిత్తూరు తాలుకా | విఆర్, చిత్తూరు |
| 9. కె.నాగసౌజన్య | మహిళా పోలీస్ స్టేషన్, చిత్తూరు | ఎన్ఆర్ పేట |
| 10. కె.వెంకటసుబ్బమ్మ | ఎన్ఆర్ పేట | విఆర్, చిత్తూరు |
| 11. కె.స్వర్ణతేజ | డిసిఆర్‌బి, చిత్తూరు | పలమనేరు యుపిఎస్ |
| 12. ఇ.జయప్ప | విజయపురం | బంగారుపాళ్యం యుపిఎస్ |
| 13. పి.రాజ్‌కుమార్ | సిఐడి, తిరుపతి | కార్వేటినగరం |
| 14. కె.సుగుణ | విఆర్, చిత్తూరు | చిత్తూరు టుటౌన్ |
| 15. డి.సురేంద్రబాబు | విఆర్ఎస్‌పి, చిత్తూరు | పిసిఆర్, చిత్తూరు |
| 16. కె.రామ్మోహన్ | కాణిపాకం | గుడిపాల |

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం



తిరుమల, ఆగస్ట్ 10ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్నీ శుభాలు కలగాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. శనివారంఉదయం విఐపి బ్రేక్‌లో వీరంతా స్వామివారిని దర్శించుకున్నారు.

## సుగుణమ్మకు గంగమ్మతల్లి ఆశీస్సులు



తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మకు తాతయ్యగుంట గంగమ్మతల్లి ఆశీస్సులందజేశారు. శనివారం ఆలయ ఈఓ మమత అర్చకులు సుగుణమ్మను ఆశీర్వదించి,అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ప్రభాతవార్త-తిరుపతి

## కొండపై అణువణువూ తనిఖీలు



టిటిడి సివిఎస్‌ఓగా నియమితులైన శ్రీధర్ శనివారం రాత్రి ఆలయం పరిసరాలు, ఉగ్రాణం, లడ్డూ కౌంటర్లను తనిఖీ చేశారు. ఎస్‌ఓగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ తనిఖీలు చేశారు. విఎస్‌ఓ అల్లంసురేంద్ర, ఏవిఎస్‌ఓలు సాయిగిరిధర్, విశ్వనాథం ఉన్నారు.

## తెలుగుప్రజల హృదయాల్లో...శంకరంబాడి చిరస్థాయిగా నిలిచారు



తిరుపతిటౌన్, ఆగస్ట్ 10ప్రభాతవార్త: తెలుగుజాతి గర్వపడేలా మా తెలుగుతల్లికి మల్లెపూదండ గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శంకరంబాడి జయంతిని పురస్కరించుకుని శనివారం రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ఘనంగా ఆయన విగ్రహానికి నీటితో శుద్ధిచేసి, పాలాభిషేకం చేశారు. కళాకారులు అందరూ శంకరంబాడికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుందరాచారి విగ్రహం పరిసరాలను పచ్చదనంతో నింపి, గేయాన్ని నిరంతరం వినబడేలా ప్రజలకు చేరువచేయాలని నగరపాలకసంస్థ అధికారులకు గోపీనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొట్టే సుబ్రమణ్యంరెడ్డి, పోన్నాలజేజిరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, సురేష్‌స్వామి, హనుమంతరావు, కస్పాపద్మనాభం, చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ వేంకటేశ్వరుని ఊంజల్‌సేవ



నారాయణవనం, ఆగస్టు 10 ప్రభాతవార్త : నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, సిబ్బంది కైలాసం, సాంబయ్య, మోహన్, మూర్తి, మురళి, అర్చకులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా షటిల్ ఫైనల్ మ్యాచ్

రేణిగుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రేణిగుంట టీఆర్ఎస్ రైల్వే ఇన్స్టిట్యూట్‌లో షటిల్ పోటీలు జరిగాయి. పోటీల్లో పలు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్స్ చేరుకున్న మార్టిన్ లూథర్, మురుగన్ జట్టుపై రంగనాథ్, శ్రీనివాస్ జట్టు విన్నర్స్‌గా విజయకేతనం ఎగురవేశాయి. గెలుపొందిన జట్టును ముఖ్య అతిథి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆనంద్ అభినందించారు.



## ఏపీఐఐసీ భూములకు సమాన పరిహారం అందించండి



విజయపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త: ఏపీఐఐసీ భూములకు సమాన పరిహారం అందించాలని మండలంలోని కేశవపురం ఆది ఆంధ్రవాడ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఆది ఆంధ్రవాడలో 26 మంది భూములు కోల్పోతే 20 మంది వైసీపీ మద్దతు దారు రైతులకు రూ.8.43 లక్షలు మంజూరు చేస్తే 6 మంది టీడీపీ మద్దతు దారులకు రూ.4.14 లక్షలు మంజూరు చేశారని, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఆయన ఆర్డీవో జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి అందరికి సమాన పరిహారం అందేలా చూడాలని మాట్లా డడంతో ఆదివారం పుత్తూరు హార్టికల్చర్ అధికారి లోకేష్, మండల సర్వేయర్ శేఖర్, సచివాలయ సర్వేయర్లు రీ సర్వే ప్రారంభించారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామన్నారు.

**నాకు పరిహారం సరిగా అందలేదు**

**- ఇంద్రాణి, రైతు కేశవపురం ఆది ఆంధ్రవాడ**

నాకు రూ.4.14 లక్షలు పరిహారం వస్తే నాతో భూములు సమానంగా భూములు, మామిడి చెట్లు ఉన్న వారికి రూ.8.43 లక్షలు మంజూరైనది. గ్రామంలో కొందరు వైసీపీ నాయకులు కక్ష్యగట్టి కొన్ని కుటుంబాలకు అన్యాయం చేశారు. ఈ విషయమై ఎన్ని సార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. మాపై ఎమ్మెల్యే భాను కరుణించడంతో అధికారులు రీసర్వేకు వచ్చారు. మీకు పరిహారం సరిపోయిం దన్నారు-భాస్కర్, రైతు కేశవపురం ఆది ఆంధ్రవాడమీకు వచ్చే పరిహారం తీసుకోండి. మీ అంతే వస్తుందని అధికారులు చెప్పడంతో దిక్కు లోచలేదు. ప్రభుత్వం మారడంతో న్యాయం జరుగుతున్నది. ఎమ్మెల్యే భానుకు రుణపడి ఉంటాము.

## శివయ్య సన్నిధిలో సిసిఎల్ఏ

శ్రీకాళహస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేటివ్ (సిసిఎల్ఏ) ఐఎఎస్ జయలక్ష్మి కుటుంబసభ్యులతో కలసి విచ్చేశారు. వీరికి ఆలయ దక్షిణగోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎస్ఎన్‌మూర్తి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ంలో నిర్వహించే మహిమాన్విత ప్రత్యేక రాహుకేతు పూజలను జరుపుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు రుద్రాభిషేక సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయాధికారులు మృత్యుంజయస్వామి వద్ద స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఆలయ ఎసి మల్లికార్జున ప్రసాద్, సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



తిరుపతి విద్య, ఆగస్టు 10 ప్రభాతవార్త : వైఎస్ఆర్ విద్యార్థి విభాగం యూనివర్శిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్‌వి యూనివర్శిటీ ఇంజనీరింగ్ హాస్టల్ విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలని పరిపాలన భవన్ వద్ద విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడంతో యూనివర్శిటీ ఇంజనీరింగ్ హాస్టల్ వార్డెన్ దామోదర్ రెడ్డి స్పందించి ఇంచార్జి విసి అప్పారావుతో మాట్లాడి మెస్ ఫీజులను తగ్గిస్తానని హాస్టల్ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. లేని పక్షాన విద్యార్థి సంఘాలన్ని కలిసి వచ్చి యూనివర్శిటీ పరిపాలన భవనం వద్ద పెద్ద ఎత్తున దర్నా నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ దళిత విద్యార్థి సేన కొండ యుగంధర్, ఏపీ వీహెచ్ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రూకేష్ విద్యార్థి నాయకులు ముని, నరేష్, పవన్, మురళి, కళందర్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న



చంద్రగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం దేవదేవుడైన శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతుడై తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం.గోపినాద్, సూపరింటెండెంట్ తేనెపల్లి వెంకటస్వామి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు కె.ఆర్.ఆంజనేయాచార్యులు, అధ్యాపక ఘనాపాటి తిరువేంగడం, పరిచారిక డాక్టర్ ఉదయ్ తేజ, జమేధర్ జలంధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీటీసీచే పేదలకు అన్నదానం



పుత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త: రూరల్ మండలం పరిధిలోని పరమేశ్వరమంగళం ఎంపీటీసీ శ్రీ బాలాజీ నాయుడు తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం పేదలకు అన్నదానం చేశారు. పట్టణంలోని ద్రౌపదీదేవి గుడి వద్ద పేదలకు ఆహార పొట్లాలు అందించారు. సాయంత్రం బధిర పాఠశాలలో వికలాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రవినాయుడు, జలకం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి పాలక మండలిలో నటులు సుమన్‌కు అవకాశం కల్పించాలి

**ఏపి బీసీ సంక్షేమ సంఘం విన్నపం**



తిరుపతి హెల్త్, ఆగస్టు 10 ప్రభాతవార్త : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల శ్రీ వారి ఆలయం టిటిడి పాలక మండలిలో సినీ నటులు సుమన్‌కు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్, సురేంద్ర నాయుడు, మాధవ్, నాగవర్ధన్ హేమంత్‌లు కోరారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముందు వారు మాట్లాడుతూ తాము గత నాలుగు దశాబ్దాలుగా సుమన్ అభిమానులుగా ఉన్నామన్నారు. చలన చిత్ర చరిత్రలో ఎన్టీఆర్ తరువాత సుమన్ పౌరాణిక పాత్రలు పోషించి ప్రేక్షకాదరణ పొందారన్నారు. అన్నమయ్య, శ్రీరామదాసు, సత్యనారాయణ వ్రతం సినిమాలలో వెంకటేశ్వర స్వామి అంశాల పాత్రలను పోషించి శ్రీవారి భక్తులను సైతం ఆకట్టుకున్నారని కొనియాడారు. ఈ పాత్రలు ధరించి, షూటింగ్లలో పాల్గొనే సమయంలో చల్లనీటి స్నానం చేసి, నేలపై పడుకుని నిష్టతో ఉండేవారని అందుకే ఆయన చేసిన దేవుని పాత్రలు ప్రజాధారణ పొందాయన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసి తన రాజకీయ గురువు చంద్రబాబు అని చెప్పుకోవడం టిడిపి గర్వించ దగ్గ విషయం అన్నారు. ఇది సుమన్ మనసులోని మాట కాదని అభిమానులంతా కలిసి కోరుకున్న కోరికని మీడియాకు తెలిపారు.

## ఎటు చూసినా నీటికుంటలే...!

**-ఇళ్ళల్లోకి మురుగునీరు -ఇబ్బందుల్లో పట్టణవాసులు**



చౌడేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త : ఇంటిపేరు కస్తూరి లోపల చూస్తూ గబ్బిలాల కంపు అన్న చందంగా తయారైంది చౌడేపల్లి పట్టణ పరిస్థితి. పట్టణంలో అభివృద్ధికి కొదవలేదని డప్పులు కొట్టుకునే వారికి తాము పడే అగచాట్లు కనిపిం చలేదాని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తేనే పట్టణంలోని పలు ప్రాంతాల్లో జలమయ మవుతున్నాయి. మరికొన్ని చోట్ల కాలువల లోంచి మురుగునీరు ప్రవహించి ఇళ్ళల్లోకి చేరుకొంటు న్నాయి. దీంతో ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేతాజీ నగర్‌లో వర్షపునీరు ఇళ్ళను చుట్టుముట్టేస్తున్నాయి. రోడ్లు, వీధి కాలువలు లేకపోవడంతో ఇళ్ళల్లోకి వెళ్ళాలంటేనే భయ పడాల్సిన పరిస్థితి నెలకొనింది. సంతగేటు సమీపంలోని గడ్డంవారిపల్లి రోడ్డు గుంతల మయమవడం, వాటిలోకి నీరు చేరడంతో స్థానికులే కాకుండా ఆమార్గంలో వెళ్ళే వాహనదారులు సైతం ఇబ్బందులు పడతున్నారు. గాంధీవీధిలో కాలువల్లోంచి మురుగు నీరు ఇళ్ళు, రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతం దుర్గంధపూరితమవుతోంది. కొద్దిపాటి వర్షం కురిస్తేనే పరిస్థితి ఇలా వుంటే ఇక భారీగా వానలు కురిస్తే మరింత ఇబ్బందికంగా మారుతుందని పట్టణవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, రోడ్లు వేయించడంతో పాటు కాలువలు ఏర్పాటు చేసి వర్షపు నీరు దిగువ ప్రాంతాల్లో వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శనీశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు -అశేషసంఖ్యలో హాజరైన భక్తజనం



శ్రీకాళహస్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ ఎన్‌వియస్ఎన్ మూర్తి, పర్యవేక్షించారు. సమయ పాలనను పాటి స్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.

## రేణుక ఎల్లమ్మ ఎంఎల్ఏ పులివర్తి నాని సారె

చంద్రగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త: మండలంలోని పారకాల్వ, ఒడ్డికాల్వ ఆది ఆంధ్రవాడలలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం ఎంఎల్ఏ పులివర్తి నాని సారెను సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు భాణాసంఛా పేల్చుతూ కోలాహలంగా ఎంఎల్ఏకి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న ఎంఎల్ఏ పూజారికి సారెను సమర్పించారు. అనంతరం పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, నరశింహారెడ్డి, రావిళ్ళ గిరి, సురేంద్ర నాయుడు, ధనంజయ రాయల్, వసంత నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR

**O.E.P.No. 22 of 2020**
**O.S.No. 165 of 2016**

**Between:**
Smt P.Bhudevi ...Decree-Holder
**And:**
1)K.Chennakesavulu
2)Smt K.Dhayamma
....Judgement-debtor

**AUCTION NOTICE**

The schedule mentioned property is going to auction before the said court on **09-09-2024** in between **10-30 A.M to 5.00 P.M.** The intending bidders may participate in the auction on the said date and time before the said court.

**SCHEDULE**

Chittoor District- Chitoor Sub District- G.D.Nelloe Mandal- Peddakalyva Revenue Village Accounts- Survey No.125-in this Plot No.19 Measuring: East- West: 50 feet North-South: 20 feet, Total:1000 Sq.feet or 111.11 Sq. yards Situated within the following boundaries:-
East: Common Road, West: Site of D.R.Prabhavathi, North: Site of T.Muniamma,South: site of N.H.Begum
**D.Hr Value : Rs.50,000/-**
**Amin's Value : Rs.6,50,000/-**
**Market Value : Rs.56,000/-**
**E.C.: NIL**

Sd/-**C.SUBRAMANAYAM**
Counsel for Decree-Holder
Place: Chittoor, Date:07-08-2024